

హోలీ సంబరాల్లో నాయనమ్మతో చిన్నారులు..



రంగ్ బర్సే..

హోలీ హోలీలరంగా హోలీ
చమ్మ కేళీల హోలీ

ఉత్సాహం విరిసే.!



కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఆదివారం రాత్రి కామదహన కార్యక్రమం అనంతరం హోలీ వేడుకలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం నుంచి కాలనీలు, బస్తీల్లో పిల్లలు, పెద్దలు, యువత పెద్ద ఎత్తున బయటకు వచ్చి రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు రంగు నీళ్లను పిచికారిలో నింపుతూ ఒకరిపై ఒకరు వేసుకుంటూ కనిపించారు. యువత గులాల్ చల్లుకుంటూ.. రంగులు పూసుకుంటూ ఉత్సాహంగా గడిపారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం



• వాడవాడలా రంగుల పండుగ • ఆనంద కేళీలో మునిగి తేలిన చిన్నాపెద్దా







మలేషియా టౌన్‌షిప్, రెయిన్‌బో విస్టాలో..







కామదహనానికి పూజా సామాగ్రితో ఊరేగింపుగా వస్తున్న వి. రామారావునగర్ ప్రజలు



జనప్రియనగర్‌లో కామ దహన వేడుకల్లో పాల్గొన్న సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొండం శ్రీనివాస్ రెడ్డి తదితరులు



లక్ష్మీనగర్‌లో కామదాన వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకుడు నార్లపురం శ్రీనివాస్



శ్రీ వివేకానందనగర్ చౌరస్తాలో మిత్రులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న విటీం వ్యవస్థాపక అధ్యక్షుడు మస్తాన్‌రెడ్డి



లక్ష్మీనగర్‌లో జరిగిన హోలీ వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌యస్ పార్టీ అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, స్థానికులు



మూసాపేటలో హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, చిన్నారులు





వి. రామారావు నగర్లో జరిగిన హోలీ వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌యస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం గంగపుత్ర, తదితరులు



హోలీ వేడుకల్లో పాల్గొన్న ధరణినగర్ వాసులు



హోలీ వేడుకల్లో పాల్గొన్న ఆల్విన్‌కాలనీ డివిజన్ బీఆర్‌యస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జిల్లా గణేష్ నేత, తదితరులు



వి. రామారావు నగర్‌లో కామదహనం నిర్వహించిన స్థానికులు



పర్వత్‌నగర్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, యువతులు, చిన్నారులు



హోలీ వేడుకల్లో కుటుంబ సభ్యులు, మిత్రులతో శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకుడు ఏకాంత్ గౌడ్

ఆశీష్ సాహిత్య సమాజ సేవా ట్రస్ట్ లోగో ఆవిష్కరణ

మూసాపేట: కూకట్‌పల్లి భారత్ వికాస్ పరిషత్ కేంద్రంలో రచయిత్రి, కవయిత్రి సత్య వీణా మొండ్రేటి స్థాపించి ఎంవీవీటీ ఆశీష్ ఇంటర్నేషనల్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆశీష్ సాహిత్య సమాజ సేవా ట్రస్ట్ లోగోను సోమవారం ఆవిష్కరించారు. సమాజ సేవకురాలు, సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ అంజనీకుమారి ముఖ్యఅతిథిగా విచ్చేసి లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యవీణ రచించిన గ్రంథం రామంభజే పుస్తకాన్ని గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ వీడీ రాజగోపాల్ ఆవిష్కరించారు. వక్తలుగా గంట మనోహరరెడ్డి, దీపక్ న్యాతి, సాధనాల వెంకటస్వామి నాయుడు, రాయారావు సూర్యప్రకాష్‌రావు, రాధాకుసుమ హాజరయ్యారు.

పాట్లూరు నాగేశ్వరరావుకు నివాళులు

బాలానగర్: కార్మిక హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసిన కార్మిక ఉద్యమ నేత పాట్లూరు నాగేశ్వరరావును స్మరించుకోవాల్సిన అవసరం ఉందని సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ పిలుపునిచ్చారు. పాట్లూరు నాగేశ్వరరావు 15 వర్ధంతి సందర్భంగా శ్రీశ్రీ నగర్‌లో పాట్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాల పాటు కార్మికుల హక్కు కోసం నిరంతరం ఉద్యమించారన్నారు. 1974లో దేశవ్యాప్తంగా జరిగిన రైల్వే కార్మిక సమ్మెలో పాల్గొని అరెస్టు అయ్యారన్నారు. 1978లో ఐడీపీఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, బీహెచ్‌ఈఎల్ ఎంప్లాయీస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేశారన్నారు. నాగేశ్వరరావు నిస్వార్థంగా ప్రజాసేవలో తన జీవితాంతం కార్మిక శ్రేయస్సు కోసం, హక్కుల కోసం ఉద్యమించిన మహానేత అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ఆయన లక్ష్యాలను ఆదర్శంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుడు డి. రాజుగౌడ్, మనోచారి, దావూద్, ఇబ్రహీం, కృష్ణచారి, రాములు, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు పరామర్శ

మోతీనగర్: కార్యకర్తలకు పార్టీలో ఎప్పుడు తగిన గుర్తింపు.. గౌరవం ఉంటుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. సోమవారం పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్త మహమ్మద్‌షరీఫ్ నాలుగేళ్ల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌తో చికిత్స పొందారు. దీంతో ఆయనకు అత్యవసర చికిత్స అవసరమైన నేపథ్యంలో గతంలో లక్ష రూపాయలను ఇప్పించారు. షరీఫ్ ఆరోగ్యం మెరుగు కావడంతో సోమవారం బండి రమేష్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచన మేరకు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. షరీఫ్ ఆరోగ్య పరిస్థితిని అవసరమైన పార్టీ దృష్టికి తీసుకెళ్లి మరింత సహాయం అందజేస్తామని పేర్కొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

కూకట్‌పల్లి: హైదర్‌నగర్‌లోని సిద్ధిచామ్స్ పాఠశాలలో మొదటి వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు, పిల్లల డ్యాన్సులతో విజయవంతంగా జరిగింది.

‘ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఉపయోగపడతాయి’

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని కిందికుంట పార్కులో పిక్సెల్ ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిక్సెల్ ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే కాంక్ష చాలా గొప్పదని ఆయన కొనియాడారు. ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవటం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందన్నారు. తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు. చాలా మంది పేదలు అనారోగ్యానికి గురైనా, ప్రైవేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం చేయించుకునే స్థితిలో లేని వారందరికి నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అబ్దుల్ రషీద్, కృష్ణ, పూజిత, షబ్బీర్, కిందికుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభంపై పడిన భారీ చెట్టు కొమ్మ

మూసాపేట్: మూసాపేటలో సోమవారం రాత్రి విద్యుత్ లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పంచశీల స్కూల్ ఎదురుగా గాలికి భారీ చెట్టు కొమ్మ విద్యుత్ స్తంభంపై పడటంతో సుమారు రాత్రి 8.30 గంటల నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సిబ్బంది వచ్చిన చెట్టు కొమ్మను తొలగించలేదు. విద్యుత్ తీగల మధ్యలో కొమ్మలు ఇరుకుపోవడంతో తొలగించలేదు. భారీ క్రేన్ సహాయంతో పైకి వెళ్లి చెట్టు కొమ్మలను నరికి తీసివేస్తే విద్యుత్ సరఫరా అవుతుంది. కానీ రాత్రి 11 గంటలు దాటిన క్రేన్ రాకపోవడంతో అప్పటికే సుమారు 3 గంటల సమయం విద్యుత్ లేక ప్రజలు అవస్థలు పడ్డారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

బాలానగర్: ఫతేనగర్ శివాలయంలో అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి జన్మనక్షత్రం పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఠాణా నుంచి పరారైన దొంగ అరెస్టు

భాగ్యనగర్‌కాలనీ: మహిళ మెడలో మంగళ సూత్రాన్ని లాక్కెళ్లిన దుండగుడిని సోమవారం కేపీహెచ్‌బీ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సదాశివపేటకు చెందిన అభినవ్‌రాజు (23) నగరానికి వచ్చి చైన్‌స్నాచింగ్‌కు పథకం వేశాడు. ఈ క్రమంలోనే ఈనెల 12వ తేదీ కేపీహెచ్‌బీ కాలనీలోని రమ్య సెంటర్ సమీపంలో మల్లవ్వ అనే మహిల వాకింగ్‌కు వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన అభినవ్ రాజు మహిళ మెడలోని మూడు తులాల మంగళసూత్రాన్ని దొంగిలించి పరారయ్యాడు. అయితే మాదాపూర్ సీసీఎస్ పోలీసులు అనుమానస్పదంగా తిరుగుతున్న దొంగని పట్టుకొని కేపీహెచ్‌బీ పోలీసులకు అప్పగించారు. శుక్రవారం సాయంత్రం మూత్ర విసర్జన కోసం వెళుతున్నానని చెప్పి పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న గోడ దూకి పరారయ్యాడు. తిరిగి ఎట్టకేలకు దొంగను పట్టుకొని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.